# పేదలకు అండగా సీఎం సహాయనిధి

- బీఆర్ఎస్ నాయకులు
లబ్ధిదారులకు చెక్కుల అందజేత




చెన్నూర్ : సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోటపల్లి : చెక్కు అందజేస్తున్న నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి, నాయకులు

చెన్నూర్, సెప్టెంబర్ 30: పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కోటపల్లి మండలంలోని వెంచపల్లి గ్రామానికి చెందిన గణేముక్కల చంద్రమౌళికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కును చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందగా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.16 వేలను ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయనకు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు బంధు సమితి సభ్యుడు కోటపల్లి వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాదె శ్రీనివాస్, కంకణాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పడాల సతీశ్, పెద్దింటి పున్నం, గోనె సత్యనారాయణ రావు, పిల్లి సమ్మయ్య, ఆసంపల్లి సంపత్, తదితరులున్నారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, సెప్టెంబర్ 29 : కోటపల్లి మండలం షెట్‌పల్లి గ్రామానికి చెందిన ముల్కల్ల అనిల్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి అందజేశారు. ఇటీవల అనిల్ అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకోగా ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.13 వేలు మంజూరు చేసి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల సతీశ్ కుమార్, వేముల రాజం, ఎండీ సలీం, సూరం నిఖిల్ రెడ్డి, పుప్పాల సుధాకర్, ఆసంపల్లి రాజం, కాపిరపు బాపు, మాసు పోచం, కాసిపేట రాజన్న, ముల్కల్ల దామోదర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దపల్లి బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బొట్టుపెట్టి.. మంత్రి కేటీఆర్ సభకు ఆహ్వానించి..



మందమర్రిలో మంత్రి కేటీఆర్ సభకు రావాలని బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న మహిళా నాయకురాలు



భీమారం :బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న వార్డు సభ్యులు రాజక్క, నాయకులు

మందమర్రి, సెప్టెంబర్ 30: మందమర్రి పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించనున్న రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రోడ్‌షో సభకు రావాలని శనివారం బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు బొట్టుపెట్టి ప్రజలను ఆహ్వానించారు. ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి రోడ్‌షో సభకు తరలిరావాలని బొట్టు పెట్టి ఆహ్వానించారు. మందమర్రి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం రానున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్, ఊరు రామకృష్ణాపూర్, ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లితో పాటు శ్రీపతినగర్, దీపక్‌నగర్, ఒకటి, రెండు, మూడవ జోన్‌లు, ప్రాణహిత కాలనీ తదితర కార్మిక కాలనీల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రచారం చేశారు. రోడ్‌షో సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

**భీమారం మండలంలో..**

భీమారం, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలో 6వ వార్డులో వార్డు సభ్యులు తగరం రాజక్క–మొండయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి బొట్టుపెట్టి రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో జరిగే మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రం, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు విప్ బాల్క సుమన్ పిలుపు మేరకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వడ్ల కొండ పవన్ తదితరులున్నారు.

## ఐటీఐల్లో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో మొదటి నాలుగు దఫాల్లో మిగిలిన సీట్ల కోసం ఐదవ దఫా వాక్ ఇన్ అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నామని మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం చందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆన్‌లైన్(https://iti.telangana.gov.in)లో దరఖాస్తు చేసుకోవాలని, 9న అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీలో నాలుగు, శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐలో కోపాలో ఆరు, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్‌లో 11, మందమర్రి ప్రభుత్వ ఐటీఐలో డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్‌లో ఐదు ఖాళీలున్నాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీవో 142 ను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మంచిర్యాల ఏసీసీ, సెప్టెంబర్ 30 : వైద్య ఆరోగ్య శాఖలో రేషనలైజేషన్ పేరుతో తీసుకుచ్చిన జీవో 142 ను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మంచిర్యాల జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. బీవోలో జనాభా ప్రాతిపదికన పోస్టులను కేటాయించాల్సి ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా పోస్టులను కేటాయిస్తున్నారని జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా 3,818 పోస్టులు రద్దు కానున్నాయని వాపోయారు. వెంటనే జీవో రద్దు విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జేఏసీ సభ్యులు అల్లాడి శ్రీనివాస్, గుండేటి నాందేవ్, గంధం శంకర్, తాటిపాముల నాగభూషణం, గడ్డమీది రామ్మూర్తి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మందమర్రి, సెప్టెంబర్ 30: మందమర్రి మండలం అందుగులపేట గ్రామ పంచాయతీలో గల సాయిమిత్ర గార్డెన్స్‌లో శనివారం మంచిర్యాల వివేక వర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు అలరించాయి. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇటీవల విడుదలైన డిగ్రీ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్, కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షరీనా, తిరుపతి, చారి, చిరంజీవి, తాజ్, శ్రీలేఖ, విశ్వజ, శ్రీనివాస్, రాజేశ్, సమీర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిరుధాన్యాల ఎగ్జిబిషన్



చిరుధాన్యాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని పోషణ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో చిరుధాన్యాల మేళా నిర్వహించారు. 'సుపోషిత్ భారత్' అనే థీమ్‌ను ప్రచారం చేసేందుకు, విద్యార్థుల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జే ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బాల్క ఫౌండేషన్ చేయూత



కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, సెప్టెంబర్ 30: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఎమ్మెల్యే కాలనీకి చెందిన ఉప్పులేటి వంశీ ఇటీవల మరణించారు. వంశీది నిరుపేద కుటుంబ కావడంతో ఇబ్బంది పడుతున్నారు. బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించారు. శనివారం వంశీ ఇంటికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనకం రవీందర్, ఏల్పుల కిరణ్, దుర్గం చందు, దుగ్యాల మల్లేశ్, దగ్యాల శేఖర్, బచ్చలి సురేందర్, బోడ రమేశ్, పెసరు రవి, గట్టు శ్రీనివాస్, దుగ్యాల సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లో బీసీ మహిళ ల వాటా ప్రకటించాలి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : మహిళా రిజర్వేషన్ బిల్లు బీసీ మహిళల వాటాను ప్రకటించకముందే రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి మహిళలను మభ్యపెట్టిందని బీసీ సంఘాల ఐక్య వేదిక నాయకులు శని వారం అన్నారు. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 2న నిరసన దీక్షా కార్యక్రమాన్ని బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడెంకి మహేశ్, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోతె రాజలింగు, బీసీ నాయకులు పుట్టబత్తుల శ్రీనివాస్, మల్లేశ్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌కు చెన్నూర్ బార్ అసోసియేషన్ మద్దతు



ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు మద్దతు తెలుపుతున్న నాయకులు

మందమర్రి, సెప్టెంబర్ 30: ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు బీఆర్ఎస్ పార్టీకి చెన్నూర్ బార్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్వగృహంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను శనివారం కలిసిన చెన్నూర్ బార్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ పొందిన సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. విప్ సుమన్‌కు, బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తమ అసోయేషన్ అండగా ఉండి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం మల్లేశం, ప్రధాన కార్యదర్శి నిరంజన్, సీనియర్ న్యాయవాదులు కార్తిక్, ఎస్.రామయ్యతో పాటు 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించాలి



ముత్తరావుపల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

చెన్నూర్ రూరల్, సెప్టెంబర్ 30: ప్రజలు పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవని అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ హెచ్ఈవో జగదీశ్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అయిత సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్తరావుపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. పరిసరాల శుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలపై హెచ్ఈవో జగదీశ్ అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి గోళాలలో, కుండలలో నిల్వ ఉన్న నీళ్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయిత పార్వతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.